JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 16-12-2025
Medchal - Malkajgiri । Tuesday 16-12-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 200 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 200 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## కమలానికి కొత్త సారథి నితిన్ నబిన్




జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 15:

నితీష్ కుమార్ ప్రభుత్వంలో పిడబ్ల్యుడి మంత్రిగా ఉన్న నితిన్ నబిన్ సిన్హాను తన భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది. ఆయన ఐదవసారి బంకిపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన మొదటిసారి 2021లో నితీష్ కుమార్ మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఎంత ఆస్తిని కలిగి ఉన్నారో అందరూ తెలుసుకోవాలనుకుంటున్నారు. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్ పై నితిన్ నవీన్ గెలిచారు. ఆయన తన అఫిడవిట్ లో తన వయస్సు 45 సంవత్సరాలు అని పేర్కొన్నారు. ఆయన 12వ తరగతి పాస్ అయ్యారు. నబిన్ 1996లో మెట్రిక్యులేషన్, 1998లో ఇంటర్మీడియట్ డిగ్రీ ఉత్తీర్ణుడయ్యాడని పేర్కొన్నాడు. అతను తన ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యను దేశ రాజధాని ఢిల్లీలో పూర్తి చేశాడు. అతను 1996లో సెయింట్ మైఖేల్స్ స్కూల్ నుండి తన ఉన్నత పాఠశాలను, 1998లో CSKM పబ్లిక్ స్కూల్ నుండి తన 12వ తరగతిని పూర్తి చేశాడు. నితిన్ నబిన్ మొత్తం ఆస్తులు రూ 3.10 కోట్లు, అప్పులు రూ. 56.7. కోట్లు.

...మిగతాది 2 లో

# గులాబీకి ఊహించని ఫలితాలు




- మొదటి విడతలో 4,230 గ్రామపంచాయతీలకు ఎన్నికలు
- మలి విడతలో 192 మండలాల పరిధిలోని 3,911 గ్రామపంచాయతీలకు ఎన్నికలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమితో కాస్త నిరాశలో ఉన్న గులాబీ పార్టీ లీడర్లు, క్యాడర్..పల్లె పోరుపై పెద్దగా దృష్టి పెట్టలేదు

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 15 :

తెలంగాణలో మొదటి దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఇంట్రెస్టింగ్‌గా మారాయి. ఎన్నో ఆశలు పెట్టుకున్న అధికార పార్టీకి..బీఆర్ఎస్ కంటే ఎక్కువ స్థానాలే వచ్చాయి. అయితే ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై అధికార కాంగ్రెస్ అంత స్యాటిస్‌ఫైగా లేదట. పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న హస్తం పార్టీ.. మలి విడతలోనూ అదే జోరు కొనసాగించింది. ఆదివారం జరిగిన రెండో విడత ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే అత్యధిక స్థానాల్లో విజయబావుటా ఎగురవేశారు. మలి విడతలో 192 మండలాల పరిధిలోని 3911 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగ్గా.. 2200కు పైగా స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. మెజారిటీ సీట్లను సాధించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అధికార పార్టీ తన పట్టును నిలుపుకున్నట్లయింది.

మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి కూడా మలి విడత ఫలితాలు కాస్త ఊరటనిచ్చాయి. మలి విడతలో మొత్తం 4332 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే వీటిలో 415 స్థానాలు ఏకగ్రీవం కాగా.. ఐదు గ్రామాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. మిగిలిన 3,911 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. కాగా, రెండో విడతలో గెలిచిన స్వతంత్ర అభ్యర్థుల్లో ఎక్కువ మంది కాంగ్రెస్ రెబల్సే ఉండడం గమనార్హం. మొదటి విడతలో 4వేల 230 సర్పంచ్ స్థానాల్లో..ఏకగ్రీవాలతో కలిపి అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2వేల 425 స్థానాల్లో గెలిచారు. ఇక బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 1,168 స్థానాల్లో గెలిచారు. బీజేపీ మద్దతు ఇచ్చిన స్థానాల్లో 189 మంది విజయం సాధించారు. సీపీఎం 24 సీట్లు, సీపీఐ 23 స్థానాలను గెలుచుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్రులు 401 స్థానాల్లో సత్తా చాటారు.

...మిగతాది 2 లో



## చలి తీవ్రతకు వణుకుతోన్న ఉత్తరభారతం

- దారుణంగా పడిపోయిన విజిబిలిటీ
- ఢిల్లీని కమ్మేసిన పొగమంచు.. 100కుపైగా విమానాలు రద్దు

జయభేరి, న్యూ ఢిల్లీ, డిసెంబర్ 15 :

చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది దేశ రాజధాని ఢిల్లీ సహా యూపీ, పంజాబ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది.ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టంగా పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. ఈ కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విమాన, రైలు రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్24 ప్రకారం.. పొగ మంచు కారణంగా ఇవాళ ఉదయం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఏకంగా 100కుపైగా విమానాలు రద్దయ్యాయిసుమారు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరోవైపు లో విజిబిలిటీ కారణంగా దాదాపు 100 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీకి రాకపోకలు సాగించే 90 రైళ్లు సుమారు ఆరు నుంచి ఏడు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి.పొగ మంచు పరిస్థితి నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణికులు తమ విమాన స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించింది. ఇండిగో, ఎయిరిండియా వంటి పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీలు జారీ చేశాయి. విమానాశ్రయంలో దృశ్యగోచరత తగ్గడం వల్ల పలు విమానాలు రద్దు కాగా.. మరికొన్ని ఆలస్యమయ్యాయని తెలిపాయి. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవడం కోసం తమ వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని ప్రయాణికులకు సూచించాయి.

## ఇండియా వైపు అమెరికన్ కంపెనీలు




## దేశంలోనే మొదటి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ ఎడ్యుసిటీ అభివృద్ధికి శ్రీకారం

- జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ను లాంచ్ చేయనున్న మంత్రి లోకేష్

జయభేరి, అమరావతి:

దేశంలోనే మొదటి ఏవియేషన్, ఏరోస్పేస్, డిఫెన్స్ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విజయనగరం జిల్లా భోగాపురంలో అభివృద్ధి చేయనున్న 'జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్' ను విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రేపు లాంఛనంగా ప్రారంభించనున్నారు. దేశంలో విమానయానం, ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దేశవ్యాప్తంగా 200 విమానాశ్రయాల్లో ప్రయాణికుల రాకపోకలు 700 మిలియన్లకు చేరనున్నట్లు అంచనా. 2030 నాటికి ఈ సంఖ్య రెట్టింపై 1,700కు చేరనుంది. ఏరోస్పేస్, డిఫెన్స్ మార్కెట్ విలువ 2024లో 28.7 బిలియన్ డాలర్ల నుంచి 2034 నాటికి 57 బిలియన్ డాలర్లకు పెరగనుంది.

**విమానయాన రంగంలో నైపుణ్యం కలిగిన మానవవనరుల కొరత**

విమానయాన రంగంలో దేశం గణనీయమైన నైపుణ్య లోటును ఎదుర్కొంటోంది. అర్హత కలిగిన పైలట్లు(1215%), ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్లు, విమాన భద్రతా నిపుణుల కొరత వేధిస్తోంది. ఏరోస్పేస్ డిజైన్, సస్టైనబుల్ ఏవియేషన్,

...మిగతాది 2 లో





## ఎస్పీబీ ఎందరికో ఆదర్శంగా నిలిచారు

- ఎస్పీబీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 15 :

ప్రతి ఒక్కరి మనసుల్లో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా ఉండిపోతారని, ఎస్పి బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారని అన్నారు. రవీంద్రభారతిలో ఎస్పి బాలసుబ్రహ్మణ్యం 7.2 అడుగుల కాంస్య విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్ర భారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరించామని, స్వర సార్వభౌమత్వానికి బాలసుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శమని కొనియాడారు. బాలు మన మధ్య లేకపోయినా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. విగ్రహావిష్కరణలో భాగంగా రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాలసుబ్రహ్మణ్యంకు ఇష్టమైన 20 పాటలతో ఈరోజు సాయంత్రం 50 మందితో సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అప్పుడు నెల్లూరు వాడిని.. ఇప్పుడు తెలంగాణ వాడినని.. ఇక్కడ ఉంటున్నా కాబట్టి తెలంగాణ వాడినని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఎస్పీ కుటుంబసభ్యులు శైలజ, చరణ్ తదితరులు హాజరయ్యారు.

# ఇండియా వైపు అమెరికన్ కంపెనీలు



ఒకప్పుడు అమెరికా కంపెనీలు భారతదేశంలో పెట్టుబడి పెట్టడానికి అంతగా ఆసక్తిని చూపించేవి కాదు. ఒకవేళ పెట్టుబడులు పెట్టినప్పటికీ అనేక రకాల షరతులతో ఇక్కడికి వచ్చేవి. మనదేశంలో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడకపోవడం వల్ల విదేశీ పెట్టుబడిదారులలో నమ్మకం ఉండేది కాదు. దీంతో కంపెనీలు ఏర్పాటు కాకపోవడంతో దేశానికి అంతగా ఆదాయం ఉండేది కాదు. 2014 నుంచి ఇప్పటివరకు దేశంలో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడటం వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగింది. దీనికి తోడు ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు కంపెనీలకు అనుకూలంగా ఉంటున్నాయి. ముఖ్యంగా అమెరికన్ కంపెనీలు భారతదేశంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి.అమెరికన్ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ కు ఏ మాత్రం ఇష్టం లేదు. అందువల్లే భారత్ మీద నిత్యం చిమ్ముతూనే ఉన్నాడు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టకుండా అమెరికా కంపెనీలను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాడు. 145 కోట్ల వినియోగదారుల మార్కెట్ ఉన్న భారతదేశంలో పెట్టుబడులు పెట్టకపోతే తమకు లాభాలు రావని అమెరికన్ కంపెనీలు భావించి.. మనదేశంలో భారీగా పెట్టుబడి పెడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ నుంచి మొదలు పెడితే అమెజాన్ వరకు అన్ని కంపెనీలు భారతదేశానికి క్యూ కడుతున్నాయి.అమెజాన్ ఇప్పటికే భారతదేశంలో విస్తృతంగా వ్యాపార కార్యకలాపాలు సాగిస్తోంది.. మరో మూడు లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఆ కంపెనీ ముందుకు వచ్చింది. మైక్రోసాఫ్ట్ కూడా 1,50,000 కోట్లతో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చింది. గూగుల్ కూడా అత్యంత విలువైన డాటా సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. భవిష్యత్తు కాలంలో ఇంకా ఎక్కువ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని గూగుల్ ప్రకటించింది.. వాస్తవానికి ఈ మూడు సంస్థలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ముందు.. ఆ కంపెనీ ప్రతినిధులను ట్రంప్ కలిశాడు.. మనదేశంలో పెట్టుబడులు పెట్టకుండా నిలిపివేయడానికి ప్రయత్నించాడు. కానీ ఆ కంపెనీలు ఏమాత్రం అందుకు ఒప్పుకోలేదు. అమెరికన్ కంపెనీలు భారతదేశంలోకి విపరీతంగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ట్రంప్ ఏమాత్రం సహించలేకపోతున్నాడు. భారతదేశం మీద ఏదో ఒక రకంగా విమర్శలు చేస్తూనే ఉన్నాడు.. అమెరికన్ కంపెనీలను తీవ్రస్థాయిలో తప్పుపడుతున్న ట్రంప్.. తన రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా ఇండియాలోనే పెట్టుబడులు పెడుతుండడం విశేషం. ఇప్పటికే హైదరాబాదులో ట్రంప్ టవర్స్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని మొదలుపెట్టాడు అమెరికా అధ్యక్షుడు. భవిష్యత్ కాలంలో తన వ్యాపారాన్ని ఇంకా పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. కానీ అమెరికన్ కంపెనీలను మాత్రం నిలువరిస్తున్నాడు.ట్రంప్ కు షాక్ ఇస్తూ అమెరికన్ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం వల్ల.. ఆర్థిక రంగం సమూల మార్పులకు గురవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం భారత్ ప్రపంచ ఆర్థిక శక్తులలో నాలుగో స్థానంలో ఉంది. ఇదే స్థాయిలో అమెరికన్ కంపెనీలు పెట్టుబడులు పెడితే నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఒకప్పుడు చైనా సహాయంతో రష్యా స్థానాన్ని అమెరికా లాగేసుకుందని.. అయితే ఇప్పుడు చైనా ను అమెరికా నమ్మదని.. అమెరికాను కూడా చైనా నమ్మదని ఆర్థిక విశ్లేషకులు అంటున్నారు.. పైగా చైనాలో తన పెట్టుబడులను వెనక్కి తీసుకోవడానికి అమెరికా ఇష్టపడదని.. చైనాలో నియంతృత్వ ప్రభుత్వం ఉండడంతో అమెరికా కంపెనీలు ప్రత్యామ్నాయంగా భారత్ వైపు చూస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. పైగా భారత దేశంలో 145 కోట్ల జనాభా ఉన్న నేపథ్యంలో అమెరికన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెడుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. మరో వైపు మెరికా భారతదేశంపై వాణిజ్య ఒత్తిడి పెడుతున్నప్పటికీ, దాని సొంత ఆర్థిక-సాంకేతిక క్షేత్రాలు నష్టపోతున్నాయి. ట్రంప్ విదేశాంగ విధానం విఫలమనే ఆరోపణలు ఎదుగుతున్నాయి. భారత్‌తో పోలిస్తే, ఇజ్రాయెల్, రష్యా, గూగుల్ వంటి శక్తులు భారత్‌తో భాగస్వామ్యాలు పెంచుతున్నాయి.భారత్‌పై అదనపు సుంకాలు విధించి, వ్యవసాయ ఎగుమతులను (ముఖ్యంగా బియ్యం) నిరోధించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. ఈ చర్యలు అక్కడి రైతులను కూడా ఆగ్రహపరుస్తున్నాయి. పాకిస్తాన్‌తో సన్నిహితత్వం కలిగి ఉండటం వల్ల ట్రంప్ విదేశ విధానం ప్రశ్నార్థకమవుతోంది, దీనికి నోబెల్ బహుమతి వ్యామోహం కూడా కారణంగా చెబుతున్నారు.గూగుల్ 2029 నాటికి భారత్‌లో 70 మిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ నిర్మిస్తానని ప్రకటించింది. భారత్ డేటా సెంటర్ల ర్యాంకింగ్‌లో 14వ స్థానంలో ఉంది, అమెరికా, రష్యా, చైనా ముందున్నాయి. ఆసియా నిపుణులపై అమెరికా పరిమితులు వల్ల భారతీయులు కెనడా, ఆస్ట్రేలియా, యూకే వైపు మళ్లుతున్నారు. మైక్రోసాఫ్ట్ కూడా ఇలాంటి ప్రణాళికలు ప్రకటించింది, దీనివల్ల భారత్‌లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఇజ్రాయెల్ భారత్‌తో రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలోనే ఆయుధాల తయారీకి ముందుకు వచ్చింది. స్థానిక సంస్థలతో కలిసి ఈ ప్రాజెక్టులు అమలు చేస్తారు, దీనివల్ల పాకిస్తాన్, టర్కీలకు షాక్ ఇచ్చారు. అమెరికా ఈ అభివృద్ధిని ఎలా తీసుకుంటుందనే ఆందోళన పెరిగింది. రష్యా కూడా ఆయుధ తయారీలో భారత్‌తో సహకారం పెంచుతోంది. అమెరికా పాకిస్తాన్‌తో క్రిటికల్ మినరల్స్ ఒప్పందం చేసుకుంది, గనుల నుంచి వనరులు త్వరగా వెలికితీయాలని ప్రణాళికిస్తోంది. భారత్‌పై టారిఫ్‌లు వేస్తున్నప్పుడు, పాకిస్తాన్‌లో పెట్టుబడులు పెంచడం వివాదాస్పదంగా మారింది.

---

మొదటిపేజీ తరువాయి

## గులాబీకి ఊహించని ఫలితాలు

మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన స్థానాలపై అధికార కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తోంటే ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం ఆశ్చర్యపోతోందన్న చర్చ జరుగుతోంది.ఫస్ట్ ఫేజ్ పంచాయతీ ఎన్నికల్లో కనీసం 80 నుంచి 90 శాతం స్థానాల్లో గెలవాల్సిందని కాంగ్రెస్ అనుకుంటుంటే, అసలు ఏ మాత్రం పోటీ ఇవ్వలేమని భావించిన బీఆర్ఎస్ లోలోన తెగ హ్యాపీగా ఫీల్ అవుతోందట. అవును..పంచాయితీ ఎన్నికలను పెద్దగా పట్టించుకోకపోయినా ఫస్ట్ ఫేజ్‌లో సానుకూల ఫలితాలు రావడంతో ఇప్పుడు సీరియస్‌గా దృష్టి పెట్టిందట కారు పార్టస్థానిక సంస్థల ఎన్నికల్లో ఎప్పుడైనా అధికార పార్టీదే అప్పర్ హ్యాండ్ ఉంటుంది. పవర్‌లో ఉన్న పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులే మెజార్టీ స్థానాలను గెలవడం సర్వ సాధారణం. ఈ హోప్‌తోనే ఈ సారి పంచాయితీ ఎన్నికల్లో కనీసం 80 నుంచి 90 శాతం స్థానాల్లో విజయం సాధిస్తామని హస్తం పార్టీ ఆశించింది. కానీ మొదటి విడత ఎన్నికల్లో 57 శాతం స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందట. ఇదే ఇప్పుడు కాంగ్రెస్‌లో అసంతృప్తికి కారణంగా తెలుస్తోంది. ఇదే సమయంలో ఫస్ట్ ఫేజ్ పంచాయితీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు 27 శాతం అనుకూల ఫలితాలు వచ్చాయి. ఓ రకంగా ఇది గులాబీ పార్టీ కూడా ఊహించలేదని అంటున్నారు. ఎందుకంటే అసలు బీఆర్ఎస్ పార్టీ పంచాయతీ ఎన్నికలను అంత సీరియస్‌గా తీసుకోలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమితో కాస్త నిరాశలో ఉన్న గులాబీ పార్టీ లీడర్లు, క్యాడర్..పల్లె పోరుపై పెద్దగా దృష్టి పెట్టలేదు. కనీసం పార్టీ అధిష్టానం ఒక రివ్యూ కూడా చేయలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నచోట మినహా మిగతా నియోజకవర్గాల్లో సర్పంచ్ ఎన్నికలను కారు పార్టీ పెద్దగా పట్టించుకోలేదని ముందు నుంచి ప్రచారం జరుగుతోంది.స్థానిక సంస్థల ఎన్నికలను మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇంచార్జీలు చూసుకుంటారులే అని బీఆర్ఎస్ అధిష్టానం లైట్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు స్థానిక ఎన్నికల్లో ఎలాగూ అధికార కాంగ్రెస్ పార్టీదే పైచేయి ఉంటుందన్న ఉద్దేశంతో పెద్దగా పట్టించుకోలేదని అంటున్నారు. దీంతో గులాబీ పార్టీ అధిష్టానంతో పాటు..మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు కూడా లోకల్ బాడీ ఎన్నికలను లైట్ తీసుకున్నట్లే పార్టీలో చర్చ జరిగింది.గ్రామాల్లో జోరుగా పంచాయతీ ఎన్నికల రాజకీయం నడుస్తోంటే ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు ఏ మాత్రం పట్టించుకోకుండా హైదరాబాద్‌లో ఉన్నారని తెలంగాణ భవన్ వర్గాల్లోనే టాక్ వినిపించింది. అయితే అధిష్టానం నుంచి అండ లేకపోయినా, ఎమ్మెల్యేలు, ఇంచార్జీలు పట్టించుకోకపోయినా..లోకల్ బీఆర్ఎస్ లీడర్లు మాత్రం పట్టుబట్టి..ఎన్నికల్లో ఫైట్ చేశారు. దీని ఫలితమే మొదటి విడత ఎన్నికల్లో 1,168 సర్పంచ్‌లను గెలిచేలా చేసిందని చెబుతున్నారు.ఏ మాత్రం ఊహించనట్లుగా ఫస్ట్ ఫేజ్ పంచాయతీ ఎన్నికల్లో 1,168 సర్పంచ్ స్థానాలను గెలవడంతో బీఆర్ఎస్ అధిష్టానం అలర్ట్ అయ్యిందట. సీరియస్‌గా తీసుకోకపోయినా ఇన్ని స్థానాల్లో గెలిచామంటే అదే ఇంకాస్త దృష్టి పెట్టి ఉంటే మరింత మెరుగ్గా రిజల్ట్స్ వచ్చేవని చర్చించుకుంటున్నారట. అందుకే సెకండ్, థర్డ్ ఫేజ్ పంచాయతీ ఎన్నికలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీరియస్‌గా దృష్టి పెట్టారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మాజీ మంత్రులు, ఇంచార్జీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన కేటీఆర్..మిగతా రెండు విడత ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని చెప్పినట్లు తెలుస్తోంది.దీంతో వెంటనే జిల్లాల్లో ముఖ్యనేతలంతా రంగంలోకి దిగినట్లు తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ రెండు విడతల్లో మరిన్ని ఎక్కువ సర్పంచ్ స్థానాలను గెలుచుకునే పట్టుదలతో నేతలు పనిచేస్తున్నారట. కాస్త ఆలస్యంగా మేలుకున్న బీఆర్ఎస్‌కు సర్పంచ్ ఎన్నికల సమరం ముగిసే నాటికి ఎంతవరకు అనుకూల ఫలితాలు వస్తాయో చూడాలి మరి.

## ఎడ్యుసిటీ అభివృద్ధికి శ్రీకారం

ఏఐ/సైబర్ సెక్యూరిటీ, UAV వ్యవస్థలు, స్పేస్ టెక్నాలజీలో ఉన్నత కోర్సుల కొరత ఉంది. ఏటా కేవలం సుమారు 8వేల మంది ఏరోస్పేస్ ఇంజనీర్లు మాత్రమే బయటకు వస్తున్నారు. ఇది మొత్తం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో కేవలం 0.5శాతం మాత్రమే.

**దేశంలోనే తొలి సమగ్ర విద్య, ఆవిష్కరణ కేంద్రంగా ఏఏడీఎడ్యుకేషన్ సిటీ**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ప్రతిపాదిత ఏవియేషన్, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ఎడ్యుకేషన్ సిటీ దేశంలోనే ఏఏడీ రంగానికి అంకితమైన ఫస్ట్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్ గా నిలవనుంది. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు తరలివస్తాయి. అంతర్జాతీయంగా పేరుగాంచిన యూనివర్సిటీల ఇంటర్నేషనల్ బ్రాంచ్ క్యాంపస్ లు ఏర్పాటుకానున్నాయి. అడ్వాన్స్డ్ రీసెర్చ్, ఇన్నోవేషన్ సెంటర్లు అప్లైడ్ టెక్నాలజీస్ పై దృష్టిసారిస్తాయి. స్టార్టప్ లు, పరిశ్రమలతో సహకారం కోసం ఇంక్యుబేషన్, ప్రోటోటైపింగ్ సదుపాయాలను కల్పించనున్నారు. చైతన్యం, స్వయం సమృద్ధి గల ఎకోసిస్టమ్ కోసం నివాస, సామాజిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. ఈ ఎడ్యుకేషన్ సిటీ నేషనల్ సివిల్ ఏవియేషన్ పాలసీ, ఎన్ఈపీ2020, మేకిన్ ఇండియా, డిఫెన్స్ కారిడార్ లక్ష్యాలకు అనుగుణంగా ఒక జాతీయ సామర్థ్య వేదికగా పనిచేస్తుంది. ఈ ఎడ్యుకేషన్ సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ తో పాటు భారతదేశ ఏవియేషన్, ఏరోస్పేస్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ లలో గ్లోబర్ లీడర్ గా ఎదగడమే లక్ష్యం. 160 ఎకరాల్లో ఎడ్యుసిటీ క్యాంపస్ ను నిర్మించనున్నారు.

## కమలానికి కొత్త సారధి నితిన్ నబిన్

ఆయన దగ్గర రూ. 35,000 నగదు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయనకు వివిధ బ్యాంకుల్లో ఏడు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. వీటిలో మొదటి బ్యాంకు ఖాతాలో రూ. 90,000, రెండవ బ్యాంకు ఖాతాలో రూ. 7 లక్షలు, మూడవ బ్యాంకు ఖాతాలో రూ. 12 లక్షలు, నాల్గవ బ్యాంకు ఖాతాలో రూ. 10 లక్షలు, ఐదవ బ్యాంకు ఖాతాలో రూ. 5 లక్షలు, ఆరవ బ్యాంకు ఖాతాలో రూ. 5 లక్షలు, ఏడవ బ్యాంకు ఖాతాలో రూ. 10 లక్షలు ఉన్నాయి. అదనంగా,ఆయనకు రెండు వాహనాలు ఉన్నాయి. రూ. 13 లక్షల రూపాయలు విలువైన స్కార్పియో, 25 లక్షల రూపాయలు విలువైన ఇన్నోవా క్రిస్టా. ఆయనకు నగలు కూడా ఉన్నాయి. అఫిడవిట్ ప్రకారం, నితిన్ నబిన్ కు రూ 76,000 విలువైన బంగారు గొలుసు, రూ. 64,000 విలువైన బంగారు ఉంగరం ఉన్నాయి.నితిన్ నబిన్ పాట్నాలో జన్మించాడు. అతని తండ్రి నవీన్ కిషోర్ ప్రసాద్ సిన్హా ప్రముఖ బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే. రాజకీయాల్లోకి రాకముందు, నితిన్ నబిన్ భారతీయ యువ మోర్చాలో చురుకుగా ఉండేవాడు. 2006లో పాట్నా వెస్ట్ నుండి తన మొదటి ఉప ఎన్నికలో విజయం సాధించాడు. తదనంతరం, 2010, 2015, 2020, 2025 అసెంబ్లీ ఎన్నికలలో బంకిపూర్ స్థానాన్ని గెలుచుకున్నాడు. 2025లో నితిన్ నబిన్ 98,299 ఓట్లను సాధించి, RJD కి చెందిన రేఖ కుమారిని 51,936 ఓట్లతో ఓడించాడు. అతను బీహార్ ప్రభుత్వంలో రెండుసార్లు కేబినెట్ మంత్రిత్వ శాఖలను నిర్వహించాడు. పార్టీ అధ్యక్షుడిని అధికారికంగా ఆ పదవిని చేపట్టే ముందు తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించే సంప్రదాయం బీజేపీకి ఉంది. అందువల్ల, నితిన్ నబిన్ బీజేపీ తదుపరి అధ్యక్షుడవుతారని భావిస్తున్నారు.

## మూడవ విడత ఎన్నికల ర్యాండమైజేషన్ పూర్తి

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**

మూడవ విడత జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు విధులు కేటాయించిన సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కాటారం,మల్హార్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాల్లో 3వ విడత జరుగనున్న పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 17వ తేదీన ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిలకు సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలను కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ ర్యాన్డమైజేషన్ నిర్వహించినట్లు తెలిపారు.. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియలో మినహాయింపు కల్పించామని తెలిపారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని కేటాయించినట్లు ఆయన స్పష్టంచేశార. 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల ఫలితాలు సిఎం రేవంత్ రెడ్డికి చెంప పెట్టు

**జయభేరి, హైదరాబాద్ డిసెంబర్ 15 :**

సిరిసిల్లలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండి సగం పంచాయితీలను కూడా కాంగ్రెస్ గెలవలేదని విమర్శించారు. తాము బిఆర్ఎస్ వైపేనని పల్లె ప్రజలు మరోసారి తేల్చి చెప్పారని తెలియజేశారు. మన హక్కుల కోసం మనం కొట్లాడాలని అన్నారు. కాంగ్రెస్ గూండాయిజానికి బిఆర్ఎస్ శ్రేణులు భయపడొద్దు అని కెటిఆర్ సూచించారు. పదవులకు వన్నె తెచ్చేలా బిఆర్ఎస్ సర్పంచ్‌లు పనిచేయాలని, పదవి, ప్రాణం శాశ్వతం కాదు.. పేరు, గౌరవమే శాశ్వతం అని కెటిఆర్ పేర్కొన్నారు.

## భారత స్క్వాష్ జట్టుకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు




**జయభేరి, హైదరాబాద్:**

స్క్వాష్ ప్రపంచ కప్ (SDAT Squash World Cup) విజేతగా నిలిచిన భారత స్క్వాష్ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. చెన్నై వేదికగా జరిగిన మిక్స్డ్ టీమ్ స్క్వాష్ ప్రపంచ కప్-2025 టైటిల్ను గెలుచుకున్న తొలి ఆసియా జట్టుగా టీమ్ ఇండియా చరిత్ర సృష్టించడం గర్వకారణమన్నారు. స్క్వాష్ ప్రపంచ కప్ టోర్నమెంట్లో అద్భుత ప్రతిభను ప్రదర్శించిన జోష్నా చినప్ప, అభయ్ సింగ్, అనాహత్ సింగ్, వేలవన్ సెంథిల్ కుమార్లను ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా ప్రశంసించారు. భారత స్క్వాష్ జట్టు అజేయ ప్రస్థానం, ప్రపంచ కప్లో సాధించిన ఈ చరిత్రాత్మక విజయం దేశవ్యాప్తంగా క్రీడాభిమానుల్లో కొత్త ఉత్సాహం, స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు.



## బండి వర్సెస్ ఈటెల

**జయభేరి, కరీంనగర్, డిసెంబర్ 15 :**

కేంద్రమంత్రి బండిసంజయ్ వర్సెస్ ఈటల రాజేందర్. ఇది కొత్త ఎపిసోడేం కాదు. తెలంగాణ స్థానిక ఎన్నికలు రాబోతున్నాయన్న ప్రచారం స్టార్ట్ అయినప్పటి నుంచే ఇద్దరు నేతల మధ్య కోల్డ్ వార్ రచ్చకెక్కింది. నువ్వానేనా అన్నట్లుగా ఒకరిపై మరొకరు ఇండైరెక్ట్ కామెంట్స్‌తో హీటెక్కించారు. తన పార్లమెంట్ పరిధిలో తన అనుచరులే అభ్యర్థులుగా ఉంటారని సంజయ్..హుజురాబాద్ తన ఇలాకా..అక్కడ తన అనుచరులే బరిలో ఉంటారు.. గెలిపించుకుని తీరుతానంటూ ఈటల హాట్ కామెంట్స్ చేసి చర్చకు తెరలేపారు. ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసింది. ఇలా ఫస్ట్ ఫేజ్ ఎన్నికలు పూర్తయ్యాయో లేదో.. మరోసారి వార్ ఆఫ్ వర్డ్స్ హీటెక్కిస్తున్నాయి. స్వయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ ఆఫీస్ నుంచి రిలీజ్ అయిన ఒక ప్రెస్ నోట్‌తో..పాత వివాదం కొత్త రచ్చకు దారితీసినట్లు అయింది. హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలో బోణీ కొట్టిన బీజేపీ..బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ర్యాకం శ్రీనివాస్ 90 ఓట్లతో విజయం అంటూ కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆఫీస్ ప్రెస్ నోట్ రిలీజ్ చేసింది.వరకు ఓకే. కానీ ఈటల రాజేందర్ బలపర్చిన అభ్యర్థి ర్యాకం సంపత్ ఓటమి అంటూ ఆ పత్రికా ప్రకటనలో ఉండటమే రాద్ధాంతం అవుతోంది. ఈ ప్రెస్ నోట్ హుజురాబాద్ బీజేపీలోనే కాదు రాష్ట్ర పార్టీలోనూ చర్చనీయాంశంగా మారింది. బీజేపీ బలపరిచిన అభ్యర్థి గెలిచాడు అంటే సరిపోయేది.. ఈటల రాజేందర్ బలపరిచిన అభ్యర్థి ఓడిపోయాడని పత్రిక ప్రకటన రిలీజ్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని చర్చించుకుంటున్నారట కొందరు నేతలు. బండి సంజయ్ ఆఫీస్ నుంచి విడుదలైన పత్రిక ప్రకటనపై పరోక్షంగా ఎంపీ ఈటల రాజేందర్ రియాక్ట్ అయ్యారు. మరింత మంట పుట్టించేలా.. అవగాహన లేని వారు పెడుతున్న సోషల్ మీడియా పోస్టులపై పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ ఎన్నికలు ప్రజల్లో వారి వెనుకున్న నాయకుడు, పార్టీని చూసి అభ్యర్థులకు అండగా నిలుస్తున్నారు.గెలిచిన తర్వాత ఐదు లక్షలు 10 లక్షలు ఇస్తాం..మా పార్టీకి రండి.. మా పార్టీలో గెలిచినట్టు చెప్పుకోండి అని చిల్లర ప్రయత్నం కొనసాగుతోందన్నారు. ఎన్నికల ముందే తమకు ఫలానా నాయకుడి ఆశీర్వాదం ఉందని చెప్తే మంచిది కానీ..గెలిచిన తర్వాత ఆయన వెనక..ఈయన వెనక పోతామంటే.. ప్రజలు విశ్వసించే అవకాశం ఉండదంటూ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు కాక పుట్టిస్తున్నాయి. వర్గ విభేదాలు పక్కన పెట్టండి.. తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయండి అంటూ.. ప్రధాని మోదీ తెలంగాణ ఎంపీలపై ఆగ్రహం వ్యక్తం చేశారని ప్రచారం జరిగి రెండు రోజులు కూడా కాలేదు..అంతలోపే బండి, ఈటల ఎపిసోడ్‌లో పార్టీ క్యాడర్‌లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందట. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినా ఇద్దరు కీలక నేతల తీరు మారదా అంటూ గుసగుసలాడుకుంటున్నారట. రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు కూడా బండి, ఈటల తీరుతో తల పట్టుకుంటున్నారట. ఇక అధిష్టానమే జోక్యం చేసుకుని ఇద్దరు నేతలకు సర్ధిచెప్పి.. కలిసి పనిచేసేలా చేయాలని కోరుకుంటున్నారట నేతలు.

# ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- షాద్ నగర్ నియోజక వర్గంలోని కన్హా శాంతి వనంలో చంద్రబాబు పర్యటన

**జయభేరి, షాద్ నగర్ :**



ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ నందిగామ మండల శివారులోని కన్హా శాంతివన ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతి వనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు.

రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సీఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమీని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ... హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. ఏపీ ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.

# రైల్వే వంతెన నిర్మాణ పనులకు వెంటనే నిధులు విడుదల చేయాలి



**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ కార్ణన్ ని కలిసి ఘట్కేసర్ టౌన్ లో నిర్మిస్తున్న రైల్వే వంతెన నిర్మాణ పనులకు వెంటనే నిధులు విడుదల చేసి రైల్వే వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో వచ్చేటట్టు చేయాలని. ఘట్కేసర్ టౌన్ లో సిసి రోడ్లు భూగర్భ డ్రైనేజీ పనులు కొంతమేర చేయాల్సి ఉన్నందున వాటికి నిధులు కేటాయించగలరని. కోరుతూ సోమవారం వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి చేయాలని ఆకాంక్షతో శివారు మున్సిపాలిటీలను కార్పొరేషన్లను ప్రభుత్వం జిహెచ్ఎంసిలో విలీనం చేయడం జరిగింది అని.. ప్రస్తుతం ఘట్కేసర్ టౌన్ లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించగలరని ఆయన కోరారు. మేము ఇచ్చిన వినతి పత్రాలను జిహెచ్ఎంసి మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ సానుకూలంగా స్పందించి మీరు పట్టణ అభివృద్ధి గురించి పాటుపడుతున్న ఇట్టి సమస్యలను తక్షణమే జిహెచ్ఎంసిలో విలీనమైన ఘట్కేసర్ మున్సిపాలిటీ సమస్యలను మొట్టమొదటిగా మా దృష్టికి తేవడం మీరు చేస్తున్న కృషి చాలా అభినందనీయమని వారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యకార్యాచరణ కమిటీ సలహాదారులు రేసు లక్ష్మారెడ్డి, సభ్యులు బచ్చు నగేష్ కుమార్ గుప్తా, అల్లు కమలాకర్, పల్లె విజయ్ గౌడ్, ఎండి సిరాజ్. డాక్టర్ ములుగురం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి

- పతాక ఆవిష్కరణ నిర్వహించిన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు
- పరవాడ లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కండి.

**జయభేరి, పరవాడ:**




సోమవారం దేశవ్యాప్తంగా సిఐటియు కార్యాలయాలు సంఘాల వద్ద పతాకావిష్కరణలో భాగంగా పరవాడలో మండల పరిషత్ కార్యాలయం జంక్షన్లో, సినిమా హాల్ జంక్షన్ వద్ద పరవాడ ఫార్మసిటీలో విజయ్ శ్రీ, బైకాన్, లంకెలపాలెం జంక్షన్,సింహాద్రి జంక్షన్ పతాక ఆవిష్కరణలు జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం జంక్షన్ వద్ద సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నం వేదిక కానున్నాయని సిఐటియు ఆవిర్భవించి 55 సంవత్సరాల కాలంలో మొదటిసారి ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం మహాసభలకు వేదిక కానున్నదని. ఈ మహాసభలకు 2000 మంది ప్రతినిధులు అన్ని రాష్ట్రాల నుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి హాజరవుతారని. ఈ మహాసభల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవుతారని. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, బయటికి మేడిపండులా ఉన్న ఈ చట్టం లోపల కార్పొరేట్ కంపెనీలకి అనుకూలమైన విధానాల్ని అమలు చేస్తున్నారని. ఇప్పటి వరకు ఉన్న హక్కుల్ని కాలరాస్తున్నారని. ఈనేపథ్యంలో జరుగు మహాసభల్లో ముగింపుగా జనవరి 4న భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని, ఈ మహాసభలు జయప్రదానికి కార్మికులు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. భయకాన్ వద్ద ఫార్మాసిటీ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. విజయశ్రీ వద్ద యూనియన్ ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమణ, వెంకట్రావు, పోతినాయుడు, శంకర్రావు తదితరుల పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి, ఒకరికి గాయాలు

**జయభేరి, హయత్ నగర్ :**

సోమవారం ఉదయం 07.00 గంటలకు యంసాని పండు తండ్రి రామన్న(50), తన కూతురు యంసాని ఐశ్వర్య(19), ఎంబీబీఎస్ సెకండియర్ (మహబూబ్ నగర్ నందు చదువుతున్నది) నివాసం వినాయక నగర్, హయత్ నగర్. యంసాని ఐశ్వర్యని కాలేజీకి పంపించటం కోసం అని హయత్ నగర్ నందు బస్సు ఎక్కించడానికి యంసాని ఐశ్వర్య, పాండు ఇరువురు కలిసి ఆర్టీసీ కాలనీ దగ్గర అవతలి వైపు నడుచుకుంటూ రోడ్డు క్రాస్ చేయుచునడగా ఒక క్రెటా కార్ నెంబర్ TS 07 KG 9006 డ్రైవర్ ఎల్బీనగర్ వైపు నుండి హయత్ నగర్ వైపు అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుకుంటూ వచ్చి ఇరువురిని డికొట్టి ఆగకుండా వెళ్ళిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో యంసాని ఐశ్వర్య తలకు బలమైన రక్త గాయం అయి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. యంసాని పాండు ఎడమకాలు విరిగిపోయినది. యంసాని పాండు ప్రస్తుతం నీలాద్రి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. అతివేగంగా, అజాగ్రత్తగా కారు నడిపి ప్రమాదాన్ని కారణమైన గుర్తు తెలియని వ్యక్తిపై చర్య తీసుకోవాల్సిందిగా యంసాని పాండు అన్నయ్య సోమ వెంకటేశం ఫిర్యాదుపై కేసు నమోదు చేయనైనది.

# ప్రజలకు సేవ చేసే వారిని సర్పంచులుగా ఎన్నుకోండి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సేవ చేసే వారినే గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి
- గ్రామాలను అభివృద్ధి చేసుకోండి
- గ్రామాలలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్నికల ప్రచారం



**జయభేరి, యాచారం :**

సంస్థగత ఎన్నికల ప్రచారంలో భాగంగా... శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి యాచారం మండలంలో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. సోమవారం గున్‌గల్, చౌదర్ పల్లి, చింతుల్ల, నంది వనపర్తి, నజ్జిక్ సింగారం, యాచారం గ్రామాల్లో మంచాల మండలం లోని మంచాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా రోడ్డు పనులు చేపట్టాలి

- బంగారు మైసమ్మ దేవాలయం, చెంగిచెర్ల రోడ్డు పనుల పరిశీలించిన బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్‌తో పాటు హెచ్ఎండీఏ ఇంజనీరింగ్ అధికారులు

**జయభేరి, మేడిపల్లి :**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచెర్ల రోడ్డు వెడల్పు చేపడుతున్న పనులను సోమవారం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, హెచ్ఎండీఏ ఈఈ శ్రీనివాస్, డీఈ సత్య ప్రసాద్, ఏఈ విశ్వజీత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనులు, డ్రైనేజీ సదుపాయాలు, నాణ్యత ప్రమాణాలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా, దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా రోడ్డు పనులు చేపట్టాలని మాజీ మేయర్ అజయ్ యాదవ్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిలవకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బంగారు మైసమ్మ దేవాలయం రోడ్డును నిత్యం స్థానికులు, వాహనదారులు భారీగా వినియోగిస్తున్నారు. కావున ఈ రోడ్డు అభివృద్ధి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అధికారులు సమన్వయంతో వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అన్నారు. హెచ్ఎండీఏ ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేస్తామని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు




**జయభేరి, పరవాడ:**

విశాఖపట్నంలో నవంబర్ 16 తేదీన ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్ జరిగిన రాష్ట్రస్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీలలో పతకాలు సాధించిన ప్రతిభవంతులైన విద్యార్థులు జె.జయదీప్, డి.నిఖిల్, ఎల్. హిమప్రభాస్, యువరాజ్, ఆర్. శరత్, పి.తేజస్వరూప్, కార్తికేయ యస్వంత్, ఇక్రమ్, సాహిల్ గోవింద్ లు డిసెంబర్ 19 నుండి 22 వరకు మంగుళూరు లో జరుగు ఐదువా జాతీయ స్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి తెలిపారు. వీరిని పాఠశాల సీఈవో కె.నిశాంత్ అభినందనలు తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన కోచ్ హరినాథ్ రెడ్డిని అభినందనలు తెలిపారు.

# పీర్జాదిగూడ రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలి

- పీర్జాదిగూడ HMDA, SNDP, HMWS, మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులను, రోడ్డు కాంట్రాక్టర్లను సమన్వయ పరచి పనులను త్వరగా పూర్తి చేయాలన్న తుంగతుర్తి రవి



**జయభేరి, మేడిపల్లి :**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ సర్కిల్‌లో కొనసాగుతున్న స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (SNDP) పనులను పీర్జాదిగూడ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన HMWS అధికారులతో పాటు SNDP కాంట్రాక్టర్లు, రోడ్డు కాంట్రాక్టర్లతో సమన్వయం ఏర్పాటు చేసి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా తాగునీటి పైప్‌లైన్ల పనుల్లో ఎలాంటి లీకేజీలు తలెత్తకుండా పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకుని పనులు పూర్తిచేయాలని HMWS అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యతతో కూడిన పనులు చేపట్టి, నిర్ణీత కాలవ్యవధిలో అన్ని పనులు పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో వీరాంజనేయ స్వామి ఆలయ డైరెక్టర్ వంగూరి పరమేష్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, HMDA, SNDP, HMWS, మున్సిపల్ ఎలక్ట్రికల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలపూర్‌లో ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తి నూకల శ్రీను ఘన విజయం

**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 15:**




యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా వాయిదా పడుతూ వచ్చిన ఉపసర్పంచ్ ఎన్నికలు ఈరోజు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో నూకల శ్రీను ఘన విజయం సాధించి ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియలో గ్రామ ప్రజలు పాల్గొనగా, నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ నూకల శ్రీను ప్రజల ఆశీర్వాదంతో ఈ బాధ్యత స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలపూర్ గ్రామ సర్పంచ్ డొంకని రేణుక వెంకటేష్ యాదవ్, చాడ కర్ణాకర్ రెడ్డి, వట్టిపల్లి కృష్ణ, రత్నాల రాజశేఖర్ పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే


**జయభేరి, సికింద్రాబాద్ :**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ నియోజకవర్గ పరిధిలోని వార్డు 6 కాంటా బస్తీలోని పుదు వాల్వు చర్చ్, హెవెన్ ప్యాలెస్ లలో నిర్వహించిన క్రిస్మస్ సెలబ్రేషన్స్ కు నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు . అనంతరం వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు మాట్లాడుతూ.. లోక రక్షకుడు ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరించి ప్రజలందరూ సేవ, త్యాగం, క్షమ, ప్రేమల గుణాలను కలిగి శాంతి, సౌభ్రాతృత్వలతో నడవాలని అన్నారు.

# తప్పుల తడకగా డివిజన్ల పునర్విభజన

**జయభేరి, సికింద్రాబాద్ :**

డివిజన్ల పునర్విభజన తప్పుల తడకగా ఉన్నదని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో తలసాని సనత్ నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో డీ లిమిటేషన్ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిదులను కానీ సంప్రదించకుండా ఆఫీస్ లో కూర్చొని ల్యాప్ టాప్ పెట్టుకొని గూగుల్ మ్యాప్ ద్వారా డీ లిమిటేషన్ చేసారని తెలిపారు.



## స్మశానవాటికకు దారి చూపండి

- ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించిన మల్లేష్ ముదిరాజ్

జయభేరి, మేడ్చల్ :

గుండ్లపోచంపల్లి పరిధిలోని సూతరిగుడా స్మశానవాటిక గత కొన్ని సంవత్సరాలుగా వర్షపునీరు నిండి ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు చేయడానికి విలులేకుండా ఉందని స్మశానవాటికకు వెళ్లేందుకు సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి తాత్కాలిక రోడ్డు మార్గం కోసం అనుమతులు ఇవ్వాలని గుండ్లపోచంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్ సోమవారం మేడ్చల్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ సూతరిగుడా గ్రామస్థులు గత 60 సంవత్సరాలుగా చెరువుకు సమీపంలో ఉన్న స్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తూ వస్తున్నారని ప్రస్తుతం చేరువు వర్షపునీరు, పలు ప్రవేటు సంస్థల నుండి వచ్చే డ్రైనేజీ నీటితో పూర్తిగా నిండి పోయిందన్నారు. దింతో చెరువుకు సమీపంలో ఉన్న స్మశానవాటికకు వెళ్లేందుకు దారి పూర్తిగా విలులేకుండా మారింది. దింతో స్థానికులు స్మశానవాటికకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. కావున అధికారులు అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని స్మశానవాటికకు వెళ్లేందుకు పైప్ లైన్ ద్వారా దారి ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని అధికారులను కోరుతున్నట్లు మల్లేష్ ముదిరాజ్ తెలిపారు.

## యువతకు స్ఫూర్తి సర్దార్‌వల్లభాయ్ పటేల్

- మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్



జయభేరి, మేడ్చల్ :

దేశ సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని గాంధీ భవన్ లో భారత మాజీ హోం శాఖ మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గరిసెల సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం పోరాడిన మహనీయుడు వల్లభాయ్ పటేల్ అని తెలిపారు. నేటి యువత వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్



జయభేరి, చింతపల్లి :

చింతపల్లి మండలం ప్రశాంతపూరి తండా సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ముమ్మర ప్రచారం చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్.

## వావిల్ కోల్ సర్పంచ్ అభ్యర్థి పేర్వాల రజిత జంగారెడ్డి మద్దతిస్తున్న వడ్డెర గూడెం ప్రజలు



జయభేరి, డిండి :

డిండి మండలం వావిల్ కోల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పేర్వాల రజిత జంగారెడ్డి కి వడ్డెర గూడెం ప్రజలందరూ సపోర్ట్ చేస్తూ మాకు రజిత జంగారెడ్డి సర్పంచ్ అయితే మా వడ్డెర గూడెం కు ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతాయి అని గట్టి సంకల్పంతో మేము రజిత జంగారెడ్డికి మా వడ్డెర గూడెం అందరూ సపోర్ట్ చేస్తున్నాము అతనికే ఓట్లు వేస్తాము అని తెలియజేసినారు ప్రచారంలో పాల్గొని రజిత జంగారెడ్డికి ఓట్లు వేయాలని ప్రచారం చేసినారు. ఓర్సు ముత్యాలు, వడ్డెర గూడెం నుంచి ఆరోవాడు ఓర్సు మల్లమ్మ వెంకటయ్య అభ్యర్థిని గెలిపించాలని ఓర్సు ముత్యాలు కోరినారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు వెంకటేశ్ ,శీను, లక్ష్మీనారాయణ,వెంకటయ్య, గణేష్ ,రమేష్, రామస్వామి, అర్జున్ ,విజయ్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో కదంతొక్కిన వైకాపా శ్రేణులు

- భారీగా తరలివచ్చిన వైస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు

జయభేరి, పరవాడ:



పరవాడ మండలం నుండి అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రతులను తాడేపల్లి పార్టీ సెంట్రల్ ఆఫీసుకు తరలించే రాలీ కి పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త అదీప్ రాజ్ ఆదేశాలతో మండలం నుంచి నాయుకులు,కార్యకర్తలు భారీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంను పరవాడ మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పరవాడ మండలం వైసీపీ పార్టీ ఆఫీసు వద్ద నుండి రాలీనిగా బయలుదేరారు ఈ కార్యక్రమంను జెండా ఊపి ప్రారంభించిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల, పాయకరావుపేట నియోజక వర్గాల పరిశీలకుడు పయిల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పి ఎస్ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు మొదలుపెట్టారు. ఈ యొక్క ర్యాలీలో మండల సీనియర్ నాయకుడు చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీ బందం నాగేశ్వరరావు, సర్పంచ్లు వెన్నల అప్పారావు, కుంద్రపు సీతారామయ్య, బొండా కనకారావు, పల్లా అప్పారావు (కబాడి) ఎంపీటీసీ గోల్ల విల్లి శ్రీను, బొంధి అచ్చిబాబు, మాజీ ఎంపీటీసీ కావలి రాజు, బొద్దపు చిన్నారావు, బురద రాజు, చరణ్ రాజ్, తిక్కాడ సత్యన్నారాయణ, మసేనమ్మ, నందవరపు శ్రీను, సుత్తీలు కిరణ్, సునీల్, పైల హరీష్, పైల పైడం నాయుడు, కావలివాసు, మొల్లి వెంకట్, పల్ల గోవింద్,తోట పవన్, కేవీ రాజు, బత్తి అప్పారావు, అడ్డూరి శ్రీను వాస్, బొబ్బిలి సత్తిబాబు, కూంద్ర పు తాతాజి, బండారు శ్రీవణ్, దాదా నాయుడు, నరేష్, నారపిన్ని శ్రీను, అరుణ్ కుమార్, కూంద్రపు సన్యాసినాయుడు,రాజాన సత్యం, పైల సన్యాసినాయుడు, వెన్నల అయ్య బాబు, పైల రేగారావు,ముత్యాలనాయుడు, సిరపురపు చంటి, ఈదలపాక సన్యాసిరావు, కుంద్రపు ఉమామహేశ్వరి, పాశిల ధివ్య, చిన మసేను, నల్ల మసేన్, కోటా అప్పారావు, యల్లాజీ హరీష్, బోండా శ్రీను, సంజీవరావు,బొద్దపు శ్రీను, వివిధ గ్రామపార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ చైతన్య ప్రవాహం

## బీసీ ఉద్యమంలో పద్మశాలీలు




కాలచక్రం తిరుగుతున్న కొద్దీ సమాజ నిర్మాణం కొత్త రూపాలను సంతరించుకుంటోంది. ప్రతి తరం తన అనుభవాలను, తన అవసరాలను, తన ప్రశ్నలను కాలానికి అప్పగిస్తూ ముందుకు సాగుతోంది. ఈ నిరంతర ప్రవాహంలో కొన్ని సముదాయాల ప్రయాణం కేవలం జీవనోపాధి కథగా కాక, సామాజిక చైతన్యానికి దారితీసిన ఆలోచనా యాత్రగా నిలుస్తుంది. అలాంటి ఆలోచనా ప్రయాణాలే సమాజానికి దిశానిర్దేశం చేస్తాయి. అటువంటి విస్తృత సామాజిక నేపథ్యాన్ని అర్థం చేసుకునే క్రమంలోనే, బీసీ ఉద్యమ ప్రస్థానంలో పద్మశాలీల స్థానం ఒక ముఖ్యమైన అధ్యాయంగా అవతరిస్తుంది. సమాజంలోని ప్రతి వర్గం తన జీవన ప్రయాణంలో అనేక మార్పులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతుంది. కాలానుగుణంగా వృత్తులు మారుతాయి, ఆలోచనలు మారుతాయి, జీవన విధానాలు కొత్త రూపాలు దాలుస్తాయి. అయితే కొన్ని సముదాయాలు తమ చారిత్రక గుర్తింపును వదలకుండా, మార్పును స్వీకరిస్తూ సాగుతుంటాయి. అలాంటి సముదాయాల్లో పద్మశాలీ వర్గం ఒకటి. శతాబ్దాలుగా చేనేత వృత్తిని ఆధారంగా చేసుకుని జీవించిన ఈ సముదాయం, శ్రమకు గౌరవం ఇచ్చే ఒక సాంస్కృతిక విలువను తరతరాలకు అందిస్తూ వచ్చింది. పద్మశాలీల జీవితం కేవలం వృత్తి పరిమితిలోనే కాదు; అది ఒక క్రమశిక్షణ, ఒక సహనం, ఒక నిరంతర శ్రమకు ప్రతీక. మగ్గం ముందు కూర్చుని నూలు నేస్తూ, జీవనాన్ని నేస్తూ వచ్చిన ఈ సముదాయం, భారతీయ సామాజిక నిర్మాణంలో ఒక నిశ్శబ్దమైన కానీ బలమైన పాత్రను పోషించింది. ఈ నేపథ్యం లేకుండా పద్మశాలీల సామాజిక స్థితిని అర్థం చేసుకోవడం అసాధ్యం. స్వాతంత్ర్యానంతర కాలంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అనే భావనలు దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. వెనుకబడిన వర్గాల సమస్యలు స్పష్టంగా వెలుగులోకి వచ్చాయి. విద్య, ఉపాధి, ఆర్థిక అవకాశాల్లో ఉన్న అసమానతలు సమాజాన్ని ఆలోచనకు గురిచేశాయి. ఈ క్రమంలోనే వివిధ వర్గాల జీవన పరిస్థితులపై సమగ్రంగా చూడాల్సిన అవసరం ఏర్పడింది. ఆ విస్తృత దృష్టిలో పద్మశాలీల జీవన వాస్తవాలు కూడా పరిశీలనకు వచ్చాయి. ఇది ఎలాంటి ఘర్షణాత్మక ప్రక్రియగా కాకుండా, సామాజిక వాస్తవాలను అర్థం చేసుకునే ఒక అవగాహనాత్మక ప్రయత్నంగా కొనసాగింది. చేనేత వృత్తిపై ఆధారపడి జీవించిన పద్మశాలీలు మారుతున్న ఆర్థిక పరిస్థితుల్లో అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. యంత్రాల విస్తరణ, మార్కెట్ వ్యవస్థలో వచ్చిన మార్పులు, వినియోగపు అభిరుచుల్లో చోటుచేసుకున్న తేడాలు వారి జీవనాధారాన్ని ప్రభావితం చేశాయి. ఈ మార్పుల మధ్య కూడా శ్రమ విలువను నమ్ముకున్న ఈ సముదాయం, విద్య వైపు చూపు మళ్లించింది. కొత్త అవకాశాల కోసం అడుగులు వేసింది. ఈ మార్పు ప్రయాణంలో తమ సామాజిక స్థితిపై ఆలోచించడం సహజమైన అవసరంగా మారింది. బీసీ ఉద్యమం అనే విస్తృత సామాజిక ప్రస్థానంలో పద్మశాలీల అంశం చర్చకు రావడం ఒక సహజ పరిణామంగా చూడాలి. ఇది ఎవరినీ తగ్గించడానికి గానీ, ఎవరితోనైనా పోటీపడడానికి గానీ కాదు. సమాజంలోని విభిన్న వర్గాల అనుభవాలను ఒకే దృక్పథంలో చూడాలనే ప్రయత్నంలో భాగంగా ఇది చోటుచేసుకుంది. వివిధ నివేదికలు, అనుభవాలు, పరిశీలనలు ఈ చర్చలకు పునాదిగా నిలిచాయి. వాటి ద్వారా పద్మశాలీల సామాజిక-ఆర్థిక స్థితిగతులపై స్పష్టమైన అవగాహన ఏర్పడింది. సామాజిక అభివృద్ధి అనేది కేవలం విధానాలతో సాధ్యమయ్యేది కాదు. ఆ విధానాల వెనుక ఉన్న మానవ అనుభవాలను అర్థం చేసుకున్నప్పుడే అవి అర్థవంతమవుతాయి. పద్మశాలీల జీవితం, వారి శ్రమ, వారి మార్పు ప్రయాణం...ఇవన్నీ కలిసి ఒక పెద్ద సామాజిక చిత్రాన్ని నిర్మిస్తాయి. ఆ చిత్రాన్ని నిశ్పక్షపాతంగా చూసినప్పుడే సమగ్ర అభివృద్ధి అనే భావనకు నిజమైన అర్థం వస్తుంది. ఈ నేపథ్యంలో బీసీ ఉద్యమ ప్రస్థానంలో పద్మశాలీల అంశం ఎలా రూపు దిద్దుకుంది, ఎలాంటి ఆలోచనలు దానికి పునాదిగా నిలిచాయి అన్నది పరిశీలించడం అవసరం. ఇది గతాన్ని విమర్శించడానికో, విభేదాలను రెచ్చగొట్టడానికో కాదు. భవిష్యత్తును మరింత సమన్వయంతో నిర్మించుకునే దిశగా అవగాహన పెంపొందించుకోవడమే దీని లక్ష్యం. ఈ మొత్తం చర్చా ప్రయాణంలో ఒక విషయం స్పష్టంగా కనిపిస్తుంది. పద్మశాలీల గురించి జరిగిన ఆలోచనలు ఒక్కసారిగా పుట్టినవి కావు. కాలానుగుణంగా సమాజంలో చోటుచేసుకున్న మార్పులు, వృత్తి ఆధారిత జీవన వాస్తవాలు, విద్య-ఉపాధి అవకాశాల మధ్య ఉన్న వ్యత్యాసాలు—all ఇవన్నీ కలిసి ఆ ఆలోచనలకు నేపథ్యంగా నిలిచాయి. ఈ సందర్భంలో వివిధ దశల్లో వెలువడిన కమిషన్ల నివేదికలు ఒక సామాజిక అవగాహన ప్రక్రియలో భాగంగానే చూడాలి. ఈ అధ్యయనాలు కేవలం సంఖ్యలకే పరిమితం కాలేదు. వృత్తి స్వరూపం, కుటుంబ జీవన విధానం, విద్యాపరమైన పురోగతి, గ్రామీణ-పట్టణ వ్యత్యాసాలు వంటి అంశాలను కూడా అవి లోతుగా పరిశీలించాయి. ఈ విస్తృత దృష్టే ఒక వర్గం ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే మార్గాన్ని చూపించింది.

బీసీ ఉద్యమ ప్రస్థానంలో వివిధ వర్గాల అంశాలు సమాంతరంగా చర్చకు వచ్చినట్టే, పద్మశాలీల అంశం కూడా ఆ ప్రవాహంలో భాగమైంది. ఇది ప్రత్యేక హక్కుల ప్రకటన కాదు; వృత్తి ఆధారిత సముదాయాల అనుభవాలను నమోదు చేసుకునే సామాజిక ప్రయత్నం. చేనేత వృత్తితో ముడిపడి ఉన్న కుటుంబాల ఆర్థిక ఒత్తిళ్లు, మారుతున్న మార్కెట్ పరిస్థితులు, కొత్త తరాల ఆకాంక్షలు——ఇవన్నీ ఈ చర్చలకు మౌలికంగా మారాయి. ఈ మొత్తం ప్రక్రియలో ఘర్షణాత్మక ధోరణికి చోటు లేదన్నది గమనించాల్సిన విషయం. పరస్పర అవగాహన, సమన్వయం, సమతుల్యత అనే భావనలే ప్రధానంగా ముందుకు వచ్చాయి. సమాజంలో ఏ వర్గమైనా తన స్థితిని అర్థం చేసుకోవడం, భవిష్యత్తు దిశను ఆలోచించడం సహజమైన ప్రక్రియ. పద్మశాలీల సందర్భంలో కూడా అదే జరిగింది. విద్యకు ఇచ్చిన ప్రాధాన్యం ఈ ప్రయాణంలో ప్రత్యేకంగా కనిపిస్తుంది. సంప్రదాయ వృత్తితో పాటు విద్యను ఒక సాధనంగా మలుచుకోవాలనే ఆలోచన బలపడింది. దీని ఫలితంగా ఉద్యోగ రంగాల్లో ప్రవేశం, వివిధ రంగాల్లో ప్రతిభ చూపే అవకాశాలు విస్తరించాయి. ఇది ఒక వర్గానికి మాత్రమే కాకుండా, సమాజం మొత్తానికి ఉపయోగపడే మార్పుగా నిలిచింది. ఈ ఉద్యమ ప్రస్థానంలో పద్మశాలీల తరఫున ఆలోచనాత్మకంగా ముందుకు వచ్చిన వ్యక్తుల పాత్రను విస్మరించలేం. కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి దార్శనికులు ఈ ఉద్యమానికి నైతిక బలాన్ని అందించారు. ఆయన సామాజిక దృక్పథం, మానవ గౌరవంపై నమ్మకం, సమాజాన్ని విభజించకుండా ముందుకు నడిపించాలనే ఆలోచన...ఈ ఉద్యమానికి లోతైన దిశను ఇచ్చాయి. పద్మశాలీల సామాజిక స్థితిని ఆయన విశాల సామాజిక పరిప్రేక్ష్యంలో చూసిన తీరు, సమన్వయానికి మార్గం చూపింది. అలాగే, వివిధ దశల్లో ముందుకు వచ్చిన ఆలోచకులు, సంఘటకులు, సామాజిక కార్యకర్తలు తమ అనుభవాలతో ఈ చర్చలకు బలం చేకూర్చారు. వారు సంఖ్యలకే పరిమితం కాకుండా, జీవన వాస్తవాలను ప్రతిబింబించే అంశాలను ముందుకు తెచ్చారు. వారి కృషి ఒక వర్గానికి మాత్రమే కాకుండా, సమాజం మొత్తానికి ఉపయోగపడే అవగాహనగా మారింది. సమగ్రంగా చూసినప్పుడు, బీసీ ఉద్యమ ప్రస్థానంలో పద్మశాలీల స్థానం ఒక సహజమైన సామాజిక ప్రయాణ ఫలితం. ఇది ఒక్కరోజులో ఏర్పడిన పరిస్థితి కాదు. వృత్తి ఆధారిత అనుభవాలు, కాలానుగుణ ఆర్థిక మార్పులు, విద్యాపరమైన ఆశలు...ఈ అన్నిటి సమ్మేళనమే ఈ ఆలోచనా దిశను నిర్మించింది. తమ చరిత్రను గౌరవిస్తూ, మార్పును అంగీకరిస్తూ ముందుకు సాగిన తీరు పద్మశాలీల సామాజిక చైతన్యానికి నిదర్శనం. అంతిమంగా, బీసీ ఉద్యమంలో పద్మశాలీల అంశం ఒక ప్రత్యేక సామాజిక అధ్యాయం. అది గతాన్ని గుర్తుచేసే కథ మాత్రమే కాదు; భవిష్యత్తును మరింత సమన్వయంతో నిర్మించుకునే దిశగా దారిచూపే అనుభవాల సమాహారం. ఈ అవగాహన కొనసాగినంత కాలం, సమాజంలో పద్మశాలీల పాత్ర ఒక సానుకూల శక్తిగా నిలుస్తుందని నిశ్చయంగా చెప్పవచ్చు.

చిటికెన కిరణ్ కుమార్
సెల్: 9490841284.

## వైజాగ్ కు వరల్డ్ చాంపియన్స్

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 15:

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, త్వరలో విశాఖపట్నానికి ప్రపంచ ఛాంపియన్లు రాబోతున్నారని వెల్లడించారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా వైజాగ్ ప్రజల్లో తీవ్ర కుతూహలం నెలకొంది."వైజాగ్... సిద్ధంగా ఉండు. ఈ నెలలోనే ప్రపంచ ఛాంపియన్లు వస్తున్నారు. వారెవరో ఎవరైనా ఊహించగలరా?" అంటూ లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ చిన్న పోస్ట్ ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. వస్తున్నది క్రీడా రంగానికి చెందినవారా, లేక టెక్నాలజీ లేదా వ్యాపార రంగంలోని దిగ్గజాలా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి.సాధారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల గురించి వెల్లడించే లోకేశ్, ఇలా సస్పెన్స్ క్రియేట్ చేస్తూ పోస్ట్ పెట్టడంతో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. విశాఖను అంతర్జాతీయంగా మరింత ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకే ఈ కార్యక్రమం అని పలువురు భావిస్తున్నారు. ఆ ప్రపంచ ఛాంపియన్లు ఎవరు, వారు ఏ రంగంలో నిష్ణాతులు అనే వివరాలు తెలియాలంటే మంత్రి నుంచి రాబోయే అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందే.

## పూడూరు డివిజన్ ను ఏర్పాటు చేయాలి

- జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

జయభేరి, మేడ్చల్ :



మున్సిపాలిటీని రెండుగా విభజించి జీహెచ్ఎంసిలో కిష్టాపూర్ పేరుతో ఏర్పాటు చేసిన డివిజన్ ను పూడూరు పేరుతో ఏర్పాటు చేయాలని పూడూరు గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి, జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం, మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.


ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కిష్టాపూర్ వార్డును ఏర్పాటు చేస్తున్నట్లుగా గెజిట్ విడుదల చేయడం సరికాదన్నారు. వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియ సరిగా లేదని జీహెచ్ఎంసీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వార్డుల విభజన చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీకి అనుబంధ గ్రామంగా కొనసాగిన కిష్టాపూర్ ను డివిజన్ వార్డుగా ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. పూడూరు, కిష్టాపూర్ కన్నా విస్తీర్ణంలో పెద్ద గ్రామమని 3500ఎకరాల రెవెన్యూ భూముల ఉన్నాయన్నారు. అంతేకాకుండా 4200మంది ఓటర్లు ఉన్నారన్నారు. దీంతోపాటుగా 14గ్రాములకు కేంద్రంగా ఆదర్శ రైతు సేవా సహకార సంఘం కొనసాగుతుందని గుర్తుచేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పల్లె దవాఖాన, వెటర్నరీ ఆసుపత్రి, పోస్ట్ ఆఫీస్, గ్రంథాలయంతోపాటు వార్డు కార్యాలయం ఉందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పూడూరును డివిజన్ గా జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాలైన సెంట్రల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్ట్రీట్ లైట్స్,ఇంటింటికీ గ్యాస్ పైపు లైన్ సరఫరా సౌకర్యం అద్భుతంగా ఉన్నాయన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు సొసైటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగరేణి పోచయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు తుపాకుల కృష్ణ, నాయకులు పుట్నాల నర్సింహులు ఉన్నారు.



## బాబీ సింహా హీరోగా తెలుగు సినిమా

బాబీ సింహా, హెబ్బా పటేల్ జంటగా మెహర్ యరమతి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం సోమవారం హైదరాబాద్‌లో లాంఛనంగా మొదలైంది. యువకృష్ణ నిర్మాత. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత ఎస్కేఎన్ క్లాప్ ఇవ్వగా, మరో నిర్మాత వంశీ నందిపాటి కెమెరా స్విచాన్ చేశారు. ఇదొక అద్భుతమైన స్క్రిప్ట్ అని, ఇందులో హీరో పాత్ర వినగానే బాబీ సింహానే గుర్తొచ్చారని, ఎక్కడా రాజీ పడకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తామని నిర్మాత యువకృష్ణ తెలిపారు. ''వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్లీ తెలుగులో నటిస్తుండటం ఆనందంగా ఉంది. తెలుగులో హీరోగా చేయాలనుకున్నప్పుడు మంచి కథ కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఈ కథ విన్నాను. ఇందులోని పాత్ర ఒక నటుడిగా నాకు ఛాలెంజ్. మంచి టీమ్‌తో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. ఈ నెల 22 నుంచి వైజాగ్‌లో షూటింగ్ మొదలుపెట్టనున్నాం' అని బాబీ సింహా చెప్పారు. ఇంకా హెబ్బాపటేల్, నటులు తనికెళ్ల భరణి, సూర్య శ్రీనివాస్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: జి.కృష్ణదాస్, సంగీతం: సిద్ధార్థ సదాశివుని, నిర్మాణం: యువ ప్రొడక్షన్స్.

## 'రౌడీ జనార్దన్' టీజర్ ఆరోజే!



ప్రస్తుతం వరుసగా భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు అగ్ర హీరో విజయ్ దేవరకొండ. ఈ ఏడాది 'కింగ్డమ్'తో ప్రేక్షకుల్ని మెప్పించిన ఆయన ప్రస్తుతం 'రౌడీ జనార్దన్' చిత్రంతో పాటు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'రౌడీ జనార్దన్' చిత్రీకరణ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నది. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేష్ కథానాయిక. ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ వెలువడింది. ఈ నెల 18న నిర్మాత దిల్‌రాజు పుట్టిన రోజు సందర్భంగా టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. కోనసీమ నేపథ్యంలో పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ పాత్ర నవ్యరీతిలో ఉంటుందని, ఆయన సరికొత్త మేకోవర్‌తో కనిపిస్తారని సమాచారం. ఈ చిత్రానికి కెమెరా: ఆనంద్ సి చంద్రన్, ప్రొడక్షన్ డిజైనర్: డినో శంకర్, రచనదర్శకత్వం: రవికిరణ్ కోలా.



## బ్లాక్ డ్రెస్‌లో మతిపోగొట్టే అందాలు..

అందాల ముద్దుగుమ్మ మీర్నా మీనన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన క్యూట్ క్యూట్ అందాలతో అందరినీ మాయ చేసింది ఈ బ్యూటీ. తాజాగా ఈ అందాల చిన్నది అదిరిపోయేస్టిల్స్‌లో అభిమానులను ఆకట్టుకుంటుంది. తమిళ సినిమాతో హీరోయిన్‌గా చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ మీర్నా మీనన్. ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. మంచి మంచి అవకాశాలు అందుకుంది. ఈ ముద్దుగుమ్మ రజనీకాంత్ జైలర్ మూవీలో నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత అల్లరి నరేష్ సరసన ఉగ్రం సినిమాలో నటించింది. కానీ ఈ ముద్దుగుమ్మ నటించిన ఏ సినిమాలు అంతగా హిట్ అవ్వకపోవడంతో, ఈ బ్యూటీకి సినిమా అవకాశాలు కాస్త తగ్గాయనే చెప్పాలి. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మకు అడపాదడపా సినిమాల్లో ఛాన్స్ రావడంతో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్తున్నట్లు సమాచారం. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా, బ్లాక్ కలర్ అవుట్ ఫిట్‌లో తన అంద చందాలతో కుర్రకారును మాయ చేస్తోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



## ఓన్లీ పర్ఫార్మెన్స్..

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ సబ్జెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## విలన్‌గా సెకండ్ ఇన్నింగ్స్ సూపర్ హిట్..



ఒకప్పుడు టాలీవుడ్‌లో బిజీగా ఉండే హీరోలలో మంచు మనోజ్ ఒకరు.. అయితే మధ్యలో అనుకోకుండా వచ్చిన బ్రేక్‌తో సైలెంట్ అయ్యాడు. వరుస ఫ్లాపులు, వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఒడిదుడుకుల కారణంగా దాదాపు ఐదారు ఏళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉన్నాడు. ఒక దశలో పూర్తిగా ఇండస్ట్రీకి దూరమైనట్టే కనిపించిన మనోజ్, గత ఏడాది నుంచి మళ్లీ నటనపై ఫోకస్ పెట్టాడు.ఈ ఏడాది మంచు మనోజ్ నటించిన రెండు సినిమాలు విడుదలయ్యాయి. రీఎంట్రీ మూవీగా వచ్చిన 'భైరవం' బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం ఇవ్వకపోయినా, 'మిరాయ్' మాత్రం భారీ విజయాన్ని అందుకుంది. ఈ రెండు చిత్రాల్లోనూ మనోజ్ విలన్ పాత్రల్లో కనిపించడం విశేషం.
ముఖ్యంగా 'మిరాయ్'లో ఫుల్ లెంగ్త్ నెగెటివ్ రోల్ చేసి తన నటనతో ప్రేక్షకులను మెప్పించాడు. దీంతో టాలీవుడ్‌కు బలమైన విలన్ దొరికాడనే అభిప్రాయం కూడా వినిపిస్తోంది. అయితే మంచు మనోజ్ నెగెటివ్ రోల్స్‌కే పరిమితం కావడం లేదు. హీరోగా కూడా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. తాజాగా ఆయన హీరోగా 'డేవిడ్ రెడ్డి' అనే సినిమాను అధికారికంగా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటివరకు ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కాలేదు. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుందని సమాచారం. ఈ చిత్రంలో రెండు స్పెషల్ క్యామియో పాత్రలు ఉన్నట్టు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అందులో ఒక క్యామియోను మంచు మనోజ్ క్లోజ్ ఫ్రెండ్ అయిన తమిళ స్టార్ హీరో శింబు చేయనున్నాడని తెలుస్తోంది. మరో ప్రత్యేక పాత్ర కోసం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌ను సంప్రదిస్తున్నారని సమాచారం. మనోజ్‌కు, చరణ్‌కు మంచి స్నేహం ఉండటంతో ఈ వార్తకు ప్రాధాన్యం దక్కుతోంది. అయితే పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన చరణ్ ఈ దశలో క్యామియో చేస్తాడా అన్నది ఆసక్తికరంగా మారింది. పాత్ర బలంగా ఉంటే, తన ఇమేజ్‌కు ఎలాంటి ఇబ్బంది లేకపోతే ఆలోచించే అవకాశముందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది.
'డేవిడ్ రెడ్డి' ఒక పీరియడ్ ఫిలిం కావడం మరో విశేషం. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఒక యోధుడి కథ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్టు సమాచారం. హనుమరెడ్డి యక్కంటి అనే కొత్త దర్శకుడు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీగా రూపొందనున్న ఈ సినిమాకు పేరున్న టెక్నీషియన్లు పని చేయనుండటంతో అంచనాలు పెరుగుతున్నాయి. విలన్‌గా సెకండ్ ఇన్నింగ్స్‌ను సక్సెస్‌ఫుల్‌గా స్టార్ట్ చేసిన మంచు మనోజ్.. ఇప్పుడు హీరోగా 'డేవిడ్ రెడ్డి'తో ఎలాంటి ఫలితం అందుకుంటాడో చూడాలి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**